RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 270 | 25ఫిబ్రవరి2025 | వెల -1 | పేజీలు -8

## ప్రారంభమైన ఏపీ అసెంబ్లీ సమావేశాలు

## ఏపీ ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం.

## గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది







**సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు**

**మౌలికవసతులపై ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు.**

**2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం**

అమరావతి,

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ) ప్రసంగించారు. ఎన్నికల్లో ప్రజలు తమ ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారని.. ప్రజలు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైందని తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయిందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నామని గవర్నర్ చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశామని.. అన్నక్యాంటీన్లు తెచ్చి పేదల ఆకలి తీరుస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని అన్నారు. 2

## వల్లభనేని వంశీని పోలీసు కస్టడీకి అనుమతించిన కోర్టు

**వంశీని మూడు రోజుల కస్టడీకి అనుమతించిన కోర్టు**

**విజయవాడ పరిధిలోనే విచారించాలని కండిషన్**

**న్యాయవాది సమక్షంలో విచారణకు అనుమతి**

విజయవాడ



టీడీపీ ఆఫీసులో పనిచేసే సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశారనే కేసులో వైసీపీ నేత వల్లభనేని వంశీకి భారీ షాక్ తగిలింది. వంశీని విచారించేందుకు పోలీసుల కస్టడీకి అనుమతిస్తూ విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పును వెలువరించింది. మూడు 2

## ఏపీలో 5, తెలంగాణలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు... షెడ్యూల్ విడుదల

**ఏపీ తెలంగాణల్లో వచ్చే నెలలో ఖాళీ కానున్న 10 ఎమ్మెల్సీ స్థానాలు**

**ఏపీలో 5, తెలంగాణలో 5 స్థానాలకు మార్చి 3న నోటిఫికేషన్ విడుదల**





మార్చి 20న ఎన్నికలు... అదే రోజున

## అడిగితే కాదు ప్రజలిస్తే వచ్చేది - ఫిక్స్ అయిపోండి ప్రతిపక్ష హోదా రాదు: పవన్‌కల్యాణ్ -

**ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు ఇస్తేనే వస్తుందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**- ప్రతిపక్ష హోదా రాదనే దానికి వైఎస్సార్సీపీ నేతలు మానసికంగా సిద్ధపడాలని వ్యాఖ్య**

అమరావతి

ఈ ఐదేళ్ల పాటు ప్రతిపక్ష హోదా రాదని వైఎస్సార్సీపీ నేతలు మానసికంగా ఫిక్స్





2

## ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు. వైసీపీ సభ్యుల నిరసన.. గందరగోళం

**పోడియంలోకి దూసుకెళ్లిన వైసీపీ సభ్యులు**

**వైసీపీని ప్రతిపక్షంగా గుర్తించాలని నినాదాలు**

**అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన వైసీపీ**

**గవర్నర్ ప్రసంగిస్తుండగా వైసీపీ సభ్యుల నిరసన**



2

## ఏపీ అసెంబ్లీ రేపటికి వాయిదా.. బీఏసీ సమావేశం ప్రారంభం

**ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్ అబ్దుల్ నజీర్**

**గవర్నర్ ప్రసంగం ముగిసిన వెంటనే రేపటికి వాయిదా పడ్డ సభ**

**సభ నుంచి వాకౌట్ చేసిన వైసీపీ**

2





## రైతులకు శుభవార్త - పీఎం కిసాన్ నిధులు విడుదల

## పీఎం కిసాన్ 19వ విడత నిధుల్ని విడుదల చేసిన ప్రధాని మోదీ!





2

## కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతి నెల రూ.600 కోట్ల వడ్డీని చెల్లిస్తున్నాం: రేవంత్ రెడ్డి

**కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారన్న రేవంత్ రెడ్డి**

**ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తారీఖున వేతనాలు ఇవ్వలేదని విమర్శ**

**పదేళ్లలో కేసీఆర్ నోటిఫికేషన్లు ఇవ్వలేదని విమర్శ**

తెలంగాణ

మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని, వారు చేసిన అప్పులకు ప్రతి నెల రూ.600 కోట్ల వడ్డీని చెల్లిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్‌లో పట్టభద్రులతో నిర్వహించిన 2



# ఏపీ ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం.

వాటిపైనే ప్రత్యేక దృష్టి..

కూటమి ప్రభుత్వంలో తలసరి ఆదాయం పెరిగిందన్నారు. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నామని అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తామని స్పష్టంచేశారు. ప్రతినెల 1నే ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. పెన్షన్లు రూ. 4 వేలకు పెంచామని.. పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు, విద్య, వైద్యం అందజేస్తున్నామన్నారు. మౌలికవసతులపై ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. బీసీ వర్గాల ఉన్నతి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామన్నారు.

ఆ దిశగా ప్రభుత్వం అడుగులు

స్థానికసంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు. ఏడాదికి 2 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించామని.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిపోయిందని తెలిపారు. అర్హులైన పేదలందరికీ సొంతిల్లు ఉండాలనేది తమ ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. ప్రతి కుటుంబానికి రక్షిత తాగునీరు, విద్యుత్ అందజేస్తున్నామని తెలిపారు. ఐటీ నుంచి ఏఐ రివల్యూషన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమన్వయం చేసుకుంటున్నామని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.

ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తేశాం..

ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందజేస్తున్నామన్నారు. మన బడి- మన భవిష్యత్తు ద్వారా స్కూళ్లలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని.. %గా%-4 విధానం ద్వారా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మెరిట్ ఆధారంగా 9 యూనివర్సిటీలకు వీసీలను నియమించామన్నారు. స్థానిక సంస్థల్లో పోటీకి ఇద్దరు పిల్లలే ఉండాలన్న నిబంధన ఎత్తివేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పారిశ్రామికవేత్తలను ఆహ్వానించామన్నారు. ఐటీఐలు, పాలిటెక్నిక్‌ల్లో 200 స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు.

రాయసీమలో ఇక కరువు ఉండదు...

2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని సభలో తెలియజేశారు. పోలవరం- బనకచర్ల పూర్తయితే రాయలసీమలో కరువు ఉండదన్నారు. రాష్ట్రంలో సూర్య ఘర్ యోజన కింద సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేశామని, తమ ప్రభుత్వ చర్యలతో టూరిజంలో పెట్టుబడులు పెరిగాయన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈలకు అండగా ఉన్నామని.. అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం ఆర్థిక పతనం అంచుకు చేరిందని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి జరిగిన నష్టంపై 7 శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు తెలిపామన్నారు. వైసీపీ పాలనలో వనరుల మళ్లింపు, భారీగా సహజవనరుల దోపిడీ జరిగిందని గవర్నర్ అబ్దుల్ సభలో వెల్లడించారు.

త్వరలోనే వెలిగొండ పూర్తి...

తల్లికి వందనం పథకాన్ని తీసుకువస్తున్నామని.. తొలిసారిగా స్కిల్ సెన్సెస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి ఓ వ్యాపారవేత్త ఉండాలనేది తమ లక్ష్యమన్నారు. దేశంలోనే ఐటీలో ఏపీని టాప్‌లో నిలిపేలా కొత్త ఐటీ పాలసీ తీసుకొచ్చామని.. ఉద్యోగాలు, నైపుణ్య హబ్‌గా ఏపీని మార్చేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం నిలిపిన 93 కేంద్ర పథకాల్లో 74 పునరుద్ధరించామని చెప్పారు. నీటిపారుదల, రోడ్ల సంబంధిత రూ.10,125 కోట్ల బిల్లులు క్లియర్ చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. భూగర్భ జలాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వెలిగొండను త్వరలోనే పూర్తి చేస్తామని సభలో చెప్పారు గవర్నర్. 48 గంటల్లోనే ధాన్యం కొనుగోళ్లకు డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. 10 పోర్టులను అంతర్జాతీయ పోర్టులుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

2029 నాటికి విశాఖలో మెట్రో..

2029 నాటికి విశాఖలో 46 కి.మీ మెట్రో నిర్మాణం జరుగుతుందని, విజయవాడలో 38.40 కి.మీ మెట్రో రైల్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఎనర్జీ రంగంలో 7.5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్నారు. 3 నెలల్లోనే 17,605 కిలో మీటర్ల రోడ్లకు మరమ్మతులు చేపట్టామన్నారు. 2025-26లో విద్యుత్ ఛార్జీల పెరుగుదల ఉండదని తెలిపారు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేశామన్నారు. రైతులకు పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ అందించేలా వ్యవసాయ ఫీడర్ల సోలరైజేషన్ ఏర్పాటు చేసినట్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.

## అడిగితే కాదు ప్రజలిస్తే వచ్చేది - ఫిక్స్ అయిపోండి ప్రతిపక్ష హోదా రాదు: పవన్‌కల్యాణ్ -

అయితే మంచిదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైఎస్సార్సీపీ నేతలు వ్యవహరించిన తీరు హేయమైన చర్యని మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా అడిగి తెచ్చుకునేది కాదని, ప్రజలు ఇస్తే వచ్చేదని తేల్చిచెప్పారు.

ఒక్క సీటు పెరిగినా ప్రతిపక్ష హోదా వచ్చేది: జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా ప్రతిపక్ష హోదా వైఎస్సార్సీపీకి వచ్చేదని గుర్తు చేశారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని వైఎస్సార్సీపీ గుర్తించాలని హితవు పలికారు. ఆరోగ్యం బాగా లేకున్నా గవర్నర్ సభకు వచ్చి ప్రసంగించారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాల గురించి చెప్పారని అన్నారు. అలాంటి వైఎస్సార్సీపీ సభ్యులు ఆయన ప్రసంగాన్ని అడ్డుకోవాలనుకోవటం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ హుందాగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్సార్సీపీ నేతలు సభకు వస్తే, ఆ పార్టీకి ఉన్న బలం బట్టి ఎంత సమయం కేటాయించాలో కేటాయిస్తారని తెలిపారు.

జగన్ జర్మనీ వెళ్లటం మంచిది: ఉదయం గవర్నర్?ని ఆహ్వానించేందుకు స్పీకర్ రమ్మని తనని కోరినా, ప్రోటోకాల్ బ్రేక్ చేయటం సరికాదని తానే వెళ్లలేదని తెలిపారు. ఓట్లు శాతం ప్రకారం తనకు ప్రతిపక్ష హోదా కావాలంటే జగన్ జర్మనీ వెళ్లటం మంచిదని పవన్ కల్యాణ్? ఎద్దేవా చేశారు. మన దేశ నిబంధనల మేరకు వారికి ప్రతిపక్ష హోదా ఇవ్వడం సాధ్యం కాదని పవన్ కల్యాణ్? స్పష్టం చేశారు. గతంలో ప్రజలను పాలిస్తే ఇప్పుడు ప్రతిపక్ష హోదా రాదని అన్నారు. ఇప్పుడు అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని పవన్ కల్యాణ్? పేర్కొన్నారు. 11 సీట్లు మాత్రమే ఉన్న వైఎస్సార్సీపీకి ప్రతిపక్ష హోదా వస్తుందని ఎలా ఊహిస్తున్నారని నిలదీశారు.

సభకు వచ్చి ప్రజాసమస్యలు ప్రస్తావించాలి: వైఎస్సార్సీపీ సభ్యులు సభకు రావాలని, ప్రజాసమస్యలు ప్రస్తావించాలని పవన్ కల్యాణ్? కోరారు. వైఎస్సార్సీపీ సభ్యులకు స్పీకర్ కూడా ఎంతో గౌరవం ఇచ్చారని గుర్తు చేశారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు సైతం హుందాతనం పాటించాలని హితవు పలికారు. ప్రజాస్వామ్య విలువలు పాటించాలని వైఎస్సార్సీపీ నేతలను కోరుతున్నానన్నారు. సభకు వస్తే వారి సంఖ్యకు అనుగుణంగా సమయం ఇస్తారని తెలిపారు.

## పీఎం కిసాన్ 19వ విడత నిధుల్ని విడుదల చేసిన ప్రధాని

ఢిల్లీ

పీఎం కిసాన్? 19వ విడత నిధుల్ని సోమవారం(ఫిబ్రవరి 24న) ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. తాజాగా విడుదల చేసిన రూ.22వేల కోట్లతో 9.8 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. బిహార్‌లోని భాగల్‌పుర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈ 'పీఎం కిసాన్' నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతుల సంక్షేమానికి ఎన్‌డీఏ కూటమి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. "నేను పేదలు, అన్నదాతలు, యువత, మహిళలను ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలుగా నెలబెట్టాను. ఎన్‌డీఏ రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. మా ప్రభుత్వం వల్లనే రైతులకు సబ్సిడీ ధరలకు యూరియా లభిస్తోంది. అంతేకాదు మా ప్రభుత్వ ప్రయత్నాల వల్లనే దేశంలో పాల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. త్వరలోనే మఖానా (ఫాక్స్ నట్) బోర్డ్‌ను ఏర్పాటు చేస్తాం. ఇది బిహార్ రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది."

– ప్రధాని మోదీ

'కేంద్ర ప్రభుత్వం రూ.1,100 కోట్లతో బిహార్‌లో 4 కొత్త వంతెనలను నిర్మిస్తుంది. కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు రాష్ట్రాన్ని నాశనం చేశాయి. కానీ బిహార్ సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.

రైతులకు వెన్నుదన్నుగా

రైతులకు ఏటా ఒక్కో విడత రూ.2,000 చొప్పున మూడువిడతల్లో రూ.6,000 సాయం అందించే 'పీఎం కిసాన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించింది. ఇప్పటి వరకు 11 కోట్ల మంది రైతులకు 18 వాయిదాల్లో రూ.3.46 లక్షల కోట్లు అందజేసింది.

## వల్లభనేని వంశీని పోలీసు కస్టడీకి అనుమతించిన కోర్టు

రోజుల పాటు వంశీని కస్టడీకి అనుమతించింది. అయితే, పోలీసులకు కోర్టు కొన్ని షరతులు విధించింది. విజయవాడ పరిధిలోనే వంశీని విచారించాలని కోర్టు తెలిపింది. న్యాయవాది సమక్షంలో విచారణకు అనుమతించింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే విచారించాలని తెలిపింది. ఉదయం, సాయంత్రం మెడికల్ టెస్టులు నిర్వహించాలని ఆదేశించింది. మరోవైపు, వెన్ను నొప్పితో బాధపడుతున్న వంశీకి పడుకోవడానికి బెడ్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.

## ఏపీలో 5, తెలంగాణలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు... షెడ్యూల్ విడుదల

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో త్వరలో మొత్తం 10 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దాంతో, ఏపీలో ఐదు, తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు నేడు షెడ్యూల్ విడుదలైంది. ఏపీలో ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, డి.రామారావు, పి. అశోక్ బాబు, తిరుమలనాయుడు పదవీకాలం వచ్చే నెలతో ముగియనుంది. తెలంగాణలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, మీర్జా రియాజుల్ హసన్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశంల పదవీకాలం కూడా వచ్చే నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో, ఆయా ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు మార్చి 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 10 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. మార్చి 11న నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 13 వరకు గడువు ఇచ్చారు. మార్చి 20న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు కూడా మార్చి 20న పోలింగ్ ముగిశాక సాయంత్రం 5 గంటల నుంచి చేపడతారు. కాగా, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు

## వైసీపీ సభ్యుల నిరసన.. గందరగోళం

అమరావతి

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. సభలో జగన్ సహా వైసీపీ సభ్యులందరూ ఒక వరుసలో చివరి సీట్లలో కూర్చున్నారు. గవర్నర్ ప్రసంగం ప్రారంభమైన వెంటనే వైసీపీ సభ్యులు నిసనన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని పోడియంలోకి వెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, వైసీపీని ప్రతిపక్షంగా గుర్తించండని పోడియంలో నినాదాలు చేస్తున్నారు. ప్రజల గొంతుకను వినిపించాలంటే ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. జగన్, బొత్స సత్యనారాయణ మినహా మిగిలిన వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా పోడియంలో నిరసన చేపట్టారు. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. గందరగోళం, నిరసనల మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తున్నారు.

## ఏపీ అసెంబ్లీ రేపటికి వాయిదా.. బీఏసీ సమావేశం ప్రారంభం

అమరావతి

ఏపీ బడ్జెట్ సమావేశాలు రేపటికి వాయిదా పడ్డాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. వైసీపీ సభ్యుల నిరసనల మధ్యే గవర్నర్ ప్రసంగం కొనసాగింది. కాసేపు నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన వైసీపీ సభ్యులు ఆ తర్వాత సభ నుంచి వాకౌట్ చేశారు. వైసీపీ వాకౌట్ తర్వాత గవర్నర్ ప్రసంగం కొనసాగింది. ప్రసంగం ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి ఛైర్మన్ గవర్నర్ ను వాహనం వరకు తీసుకెళ్లి వీడ్కోలు పలికారు. అనంతరం సభను రేపటికి వాయిదా వేశారు. సభ వాయిదా పడిన వెంటనే బీఏసీ సమావేశం ప్రారంభమయింది. ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై అజెండాను నిర్ణయించనున్నారు.

## కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతి నెల రూ.600 కోట్ల వడ్డీని చెల్లిస్తున్నాం: రేవంత్ రెడ్డి

ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ తన పదేళ్ల కాలంలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తారీఖున వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. పదేళ్ల పాటు తెలంగాణ ప్రజలకు ఏమీ చేయని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమను తప్పుబట్టడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఏడాదిలోనే తాము ఏమీ చేయలేదని చెప్పడమేమిటని ప్రశ్నించారు. పదేళ్ల పాటు కేసీఆర్ నోటిఫికేషన్లు ఇవ్వలేదని, ఇచ్చిన తమపై కేసులు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చిందని ఆయన వెల్లడించారు. 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. ఉద్యోగులు పదవీ విరమణ చేస్తే వారికి ఎలాంటి ప్రయోజనాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకువెళ్లారని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించలేదని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని పూర్తిచేశామని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ ఆశయ సాధన మేరకు తమ ప్రభుత్వం కులగణన చేపట్టిందని ఆయన అన్నారు. దేశంలో ఎవరూ చేయలేని సాహసం తాము చేశామని ఆయన అన్నారు. వందేళ్లుగా జరగని కులగణనను తాము సమర్థవంతంగా నిర్వహించామని అన్నారు. ప్రజలు తిరస్కరించినప్పటికీ కేసీఆర్‌లో మార్పు రాలేదని విమర్శించారు. కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదని ప్రజలు తీర్పును ఇచ్చారని పేర్కొన్నారు. ఫామ్ హౌస్‌లో విశ్రాంతి తీసుకోమని చెప్పారని వ్యాఖ్యానించారు. కానీ కేసీఆర్ మాత్రం ఫామ్ హౌస్‌లో కూర్చొని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకొని పార్టీ పేరును కూడా మార్చుకున్నారని విమర్శించారు. ఏడాది కాలంలో తాము ఎన్నో చేశామని, వాటిని నెరవేర్చామని భావిస్తేనే తమకు ఓటు వేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.

# మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ






అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మైక్రో అబ్జర్వర్లు సాధారణ పరిశీలకుల నియంత్రణ, పర్యవేక్షణ లో పనిచేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికల నేపథ్యంలో సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు హాజరై మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల్లో నిర్వర్తించ వలసిన విధులపై క్షుణ్ణంగా వివరించారు. జిల్లాలో ఈ నెల 27న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికలు జరగనుందని అన్నారు. దీని కోసం నియమించిన పరిశీలకులు ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పర్యవేక్షించ వలసి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరగకుండా చూడటమే కాకుండా, ఉల్లంఘన జరిగితే, ఆ సమాచారాన్ని సీల్డ్ కవర్లో పెట్టి సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రతి పరిశీలకులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను తూ.చ తప్పక పాటించాలని, అందువలన ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన చేసుకొని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగు ప్రక్రియలో కలుగజేసుకోకూడదని తెలిపారు. పోలింగు నిర్ణీత సమయానికి ప్రారంభించాలన్నారు. బ్యాలెట్ బాక్సులు ఖాళీగా ఉన్న విషయాన్ని ఏజెంట్లు సమక్షంలోనే నిర్ధారించుకొని, పోలింగు ప్రారంభించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ట్రైనింగ్ ప్రోగ్రాం అధికారులు డి.పి.ఆర్.సి. జిల్లా కోర్డినేటరు నాగలక్ష్మి, సివిల్ సప్లయి జిల్లా మేనేజరు పి.జయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల సెక్షను సూపరింటెండెంటు ఎస్.వి.ఎస్.ఎస్. నాయుడు, డిప్యూటీ తహశీల్దారు పి. అరుణ చంద్ర ఎన్నికల నిబంధనలు మరియు మైక్రో అబ్జర్వర్లు విధులపై శిక్షణ అందించారు.

# పోలింగు సిబ్బందికి రెండవ విడత శిక్షణ




అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

పోలింగ్ ప్రక్రియపై పీఓలు, ఏపీఓలు పూర్తి అవగాహన కల్పించుకొని ఎన్నికల విధులను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. ఈ నెల 27న జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికలపై సెక్టారు అధికారులు, ప్రీసీడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రీసీడింగ్ అధికారులు మరియు ఇతర పోలింగు సిబ్బందికి సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో రెండవ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గ దర్శకాలు, నిబంధనల మేరకు నడుచుకోవాలని పేర్కొన్నారు. బ్యాలెట్ వద్ధతిన జరిగే ఈ ప్రక్రియలో



సంయమనం పాటిస్తూ, సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ జరగనుందని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. పంపిణీ కేంద్రం వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రిని చెక్ లిస్ట్ లో పొందుపరచిన మేరకు క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. పోలింగ్ సామాగ్రి స్వీకరణ అనంతరం తమ బృందంతో కలిసి నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, సూచనలను పాటిస్తూ బాధ్యతగా నడుచుకోవాలని అన్నారు. చిన్న తప్పిదానికి తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వర్తించాలని తెలికారు. జిల్లాలో 2885 మంది ఓటర్లు ఉన్నారని, సాయంత్రం నాలుగు గంటల తరువాత వరుసలో గల ఓటర్లకు టోకెను ఇచ్చి ఓటింగు ప్రక్రియ పూర్తిచేయాలని తెలిపారు. పోలింగు కేంద్రంలో సిబ్బందికి అవసరమైన బోజన, వసతి సదుపాయాలను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేస్తున్నదన్నారు. పోలింగు కేంద్రంలో ప్రిసైడింగు అధికారి ఆదేశాలను సిబ్బంది తప్పని సరిగా పాటించాలని, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ఎటువంటి యిబ్బందులు రాకుండా పోలింగు పూర్తిచేయాలని తెలిపారు. పోలింగు అనంతరం బ్యాలెట్ బాక్యులు, సామగ్రిని జాగ్రత్తంగా సీలు చేసి జివియంసి హైస్కూలు నందు ఏర్పాటుచేసిన రిసెప్షనులో జాగ్రత్తగా అందజేయాలని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ట్రైనింగ్ ప్రోగ్రాం అధికారులు డి.పి.ఆర్.సి. జిల్లా కోర్డినేటరు నాగలక్ష్మి, సివిల్ సప్లయి జిల్లా మేనేజరు పి.జయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల సెక్షను సూపరింటెండెంటు ఎస్.వి.ఎస్.ఎస్. నాయుడు, డిప్యూటీ తహశీల్దారు పి. అరుణ చంద్ర ఎన్నికల నిబంధనలు మరియు పోలింగు విధానం, బ్యాలెట్ బాక్సులు నిర్వహణపై శిక్షణ అందించారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికలు విధులు కేటాయించబడ్డ 12 మంది సెక్టారు అధికారులు, 58 మంది ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 76 మంది యితర పోలింగు సిబ్బంది పాల్గొన్నారు.

# దీపం గ్యాస్ పంపిణీపై పిర్యాదులు వస్తే కఠిన చర్యలు

## జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి

అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

దీపం పథకం క్రింద ప్రజలకు అందించే గ్యాస్ సిలిండర్లు పంపిణీ సమయంలో నిర్ణీత ధర కంటే ఎక్కువ వసూలు చేసినట్లు పిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి హెచ్చరించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సివిల్ సప్లయి అధికారులు, గ్యాస్ కంపెనీల డీలర్లతో సమావేశం




నిర్వహించారు. సమావేశంలో జాయింటు కలెక్టరు మాట్లాడుతూ ప్రజలకు అందజేస్తున్న పథకాలపై ప్రభుత్వం ప్రజాభిప్రాయం సేకరిస్తున్నదని అందులో భాగంగా దీపం పథకంపై ఐ.వి.ఆర్.ఎస్. పద్ధతి ద్వారా సేకరించిన అభిప్రాయ సేకరణలో ప్రజల నుండి అందిన పిర్యాదులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో గ్యాస్ సిలెండర్లు డెలివరీ సిబ్బంది ప్రజలనుండి సిలెండరు ధరకంటే అధికంగా డబ్బులు వసూలు చేయకుండా సంబంధిత డీలర్లు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ప్రతి పిర్యాదుకు అయిదు వేల రూపాయలు చొప్పున అపరాధరుసుం విధించడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ డెలివరీ సమయంలో తూనిక యంత్రంతో తూచి లబ్దిదారునికి అందించాలని, అందుకు గాను తూనికల శాఖ నుండి ఆమోదం పొందిన కాటాలను వినియోగించాలని తెలిపారు. ప్రజల నుండి అందిన పిర్యాదులపై విచారణ జరిపి సకాలంలో నివేదికలు అందించాలని సివిల్ సప్లయి అధికారులను జాయింటు కలెక్టరు ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్. మూర్తి, తూనికలు కొలతల శాఖ సహాయ కంట్రోలర్ బి. రామచంద్రరావు, గ్యాస్ కంపెనీల డీలర్లు, సివిల్ సప్లయి డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.



# ఉత్తరాంధ్ర పబ్లిక్‌రూల్ న్యూస్

# ఆలయానికి 10 వేలు విరాళం..



మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మండలంలోని ఎం.కోడూరు గ్రామ దేవత మోదకొండమ్మ అమ్మవారికి విశాఖపట్నం తాడి చెట్ల పాలెం గ్రామానికి చెందిన చేరుకూరు దామోదరరావు,మణి దంపతులు కుమారుడు రోహిత్ కుమార్ కుమార్తె జయశ్రీలు ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీరు సౌకర్యార్థం 10 వేలు రూపాయలు నగదును సోమవారం ఆలయ కమిటీ చైర్మన్,గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావుకు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పడాల అప్పలనాయుడు, ముమ్మిన రమణ బాబు,రాయపరెడ్డి కొండలరావు, జాజి మొగ్గల చిరంజీవి,మజ్జి మహేష్,పోతిన జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

# మోదకొండమ్మ తీర్థ మహోత్సవం గోడ పత్రిక ఆవిష్కరణ....



మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు గిరిజనుల ఆరాధ్య దేవత మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవానికి సంబంధించిన వాల్పోస్టర్ గోడపత్రికలను సోమవారం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ పుప్పాల అప్పలరాజు సమక్షంలో విడుదల చేశారు. తీర్థ మహోత్సవానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దంగేటి సూర్యారావు,భీమర శెట్టి పైడియ్య నాయుడు,ఢిల్లీ నానాజీ, పల్లెల రాము, నందారపు రవితేజ, కుప్పిలి భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ నాయకులకు సత్కారం..

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఆర్యవైశ్య మహాసభ అనకాపల్లి జిల్లా ప్రెసిడెంట్ శ్రీనాదు వెంకట మాధవ (ఎస్.వి మధు), వైస్ ప్రెసిడెంట్ శ్రీనాదు శ్రీను (దేవరాపల్లి శ్రీను) లను విజయనగరం జిల్లా నాయకులు ఘనంగా సత్కరించారు. అరుకు అక్షయ్ ఇన్ లో విజయనగరం జిల్లా



ఈసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ప్రెసిడెంట్ ఎస్ వి మధును, వైస్ ప్రెసిడెంట్ శ్రీనాథ్ శ్రీను ను, కార్యదర్శి టి.సుబ్రమణ్యం గుప్తాను, కోశాధికారి పి.సంతోష్ కుమార్ ను, పి.ఆర్.ఓ పుట్టా మోహన్ రావును, స్టేట్ ప్రెసిడెంట్ చిన్ని రామ సత్యనారాయణను కమిటీ ఘనంగా సత్కరించి వారి సేవ లను కొనియాడారు. పలువురు ఆర్యవైశ్య మహాసభనాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.




# జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్

## నిర్దిష్ట ప్రణాళికతో పాత పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ

## రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)






:జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ నేరసమీక్షా సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ ముఖ్యంగా తీవ్రమైన పాత పెండింగ్ కేసులు %ం% సాధారణ కేసులు, ఎన్.డి.పి.ఎస్ కేసులు, దొంగతనం కేసులు, రోడ్డు ప్రమాదాలు, సాధారణ మరణాలు, పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్స్, ఎన్ఫోర్స్మెంట్ తదితర కేసులను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పాత పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి, ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్ల వారీగా దర్యాప్తు లో ఉన్న పెండింగ్ కేసులు తగ్గించుకోవాలని, వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని, అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలన్నారు. కేసులకు సంభందించిన అన్ని వివరాలను సి సి టి ఎన్ ఎస్ లో పొందుపర్చాలన్నారు. దొంగతనం నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకోని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని, దొంగతనాలు, దోపిడీలు, చైన్ స్నాచింగ్ తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, రాత్రి సమయంలో రెగ్యులర్ బీట్లతో వాహనాల తనిఖీలు చేసి కట్టడి చేయాలని, నేర నియంత్రణకు విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలనారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ (%×=ూణ%) ద్వారా రోడ్డు ప్రమాద డేటాను విశ్లేషించి, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని, వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చేయాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించాలని, బహిరంగ/పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవించేవారిపై చర్యలు తీసుకోవాలని, న్యూసెన్స్/ పెట్టి కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో గుర్తుతెలియని మృతదేహాలు, కారణం తెలియని మరణం కేసులు, అనుమానాస్పద మృతి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా కేసుల్లో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తిస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే నాన్ బైలబుల్ వారెంట్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలని, వారెంట్ లు సంబంధిత వ్యక్తులకు సర్వ్ చేసి గౌరవ కోర్టుల ముందు హాజరయ్యేలా చూడాలని, కోర్టులు జారీ చేసిన నాన్ బైలబుల్ వారెంట్ లు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో జాబితా రూపొందించి ప్రత్యేకంగా టీమ్స్ ఏర్పాటుచేసి త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని ఆదేశించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పేకాట, కోడిపందేలు మరియు చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చెయ్యాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా గ్రామసందర్శన చేసి చెడు నడతకలిగిన వ్యక్తుల యొక్క స్థితిగతులను తనిఖీ చెయ్యాలని, పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, గ్రామాలలో ఎంట్రీ మరియు ఎగ్జిట్ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ లో ప్రతిభ కనబరిచిన ఎస్.బి డీఎస్పీ శ్రీ బి.అప్పారావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎస్.బాల సూర్యారావు, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ జి.అప్పన్న, చోడవరం ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, వి.మాడుగుల ఎస్సై జి.నారాయణరావు, రోలుగుంట ఎస్సై పి.రామకృష్ణారావ%ౌ

# అనకాపల్లి నూకాంబిక జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించాలి

## ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులకు ఎమ్మెల్యే కొణతాల వినతి

అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)






అనకాపల్లి నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు. ఉగాది ముందురోజు కొత్త అమావాస్య సందర్భంగా అనకాపల్లిలోని నూకాలమ్మ జాతరను నిర్వహిస్తుందని, ఉత్తరాంధ్రలోనే ఈ జాతరకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ జాతరలో ఏటా లక్షల మంది ప్రజలు హాజరవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని ఉత్తరాంధ్ర ప్రజలు తరపున కోరుతున్నానన్నారు. ఈ సంవత్సరం జరిగే జాతరకు మీరు వచ్చి నూకాంబిక అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, జాతరకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతున్నానన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవమైన నూకంబిక అమ్మవారు జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించడానికి వెంటనే తగిన నిర్ణయం తీసుకొని సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన తాను స్థానికంగా విడుదల చేసిన మ్యానిఫెస్టోలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటిస్తుందని హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. నూకాలమ్మ దేవాలయానికి ఉన్న ప్రాధాన్యత మీకు తెలిసిందేనని, 2024 ఎన్నికల సందర్భంగా మీరు మొట్టమొదట ఎన్నికల ఎన్నికల శంకరామాన్ని పూరించారని చెప్పారు. అనకాపల్లి పట్నం నుండే. ఆ సభలో మీరు నూకాలమ్మ తల్లి ఆశీస్సులు పొంది తరువాత ప్రమాణ స్వీకారం చేస్తానని వేలాది మంది ప్రజలు సాక్షిగా ప్రకటించడమే కాకుండా కూటమి గెలుపొందిన తర్వాత మీరు నూకాలమ్మ తల్లిని దర్శించి ఆశీర్వాదం పొందారన్నారు. ఈ సంవత్సరం జరిగే నూకాలమ్మ జాతరకు మీరు వచ్చి నూకాంబిక అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఉత్తరాంధ్ర, అనకాపల్లి ప్రజల తరపున కోరుతున్నాను. కావున నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగవగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

# తురకలపూడి సచివాలయంలో సర్వే కొరత

## సచివాలయం ముందు నిరసన తెలిపిన ప్రజలు

బుచ్చయ్యపేట ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)






బుచ్చయ్యపేట మండలం తరుకులపూడి గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న తురకలపూడి, కరక గ్రామ ప్రజలు రీ సర్వే కారణంగా భూ సమస్యలతో సచివాలయం చుట్టూ తిరుగుతు ఇబ్బదులు పడుతున్నామని సోమవరాంసచివలయం ముందు నిరసన తెలిపారు. విధులు నిర్వహించవలసిన సర్వే డిప్యూటీషన్ మీద వైజాగ్ లో విధులు నిర్వహించడానికి వెళ్లడంతో భూ సమస్యలు. నిలిచిపోయాయని మాజీ పి ఎ సి ఎస్ అధ్యక్షులు కోరుకొండ అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే సమయంలో సచివాలయంలో సర్వేయర్ గా విధులు నిర్వహించిన సాయి దీప్తి డిప్యూటేషన్ మీద వైజాగ్ వెళ్ళిపోవడంతో తూరకలపూడి సచివాలయంలో ఉన్న ప్రజలు భూ సమస్యలపై ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో చింతపాక సచివాలయం నుండి డిప్యూషన్ గా తురకలపుడి సచివాలయంలో విధులు నిర్వహించడానికి వచ్చిన వినోద్ కూడా రి సర్వే నిమిత్తం వెళ్లిపోవడంతో సచివాలయంలో సర్వేలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు .సచివాలయంలో విధులు నిర్వహించవలసిన సర్వేయర్ డిప్యూటీ చేసిన రద్దు చేసి సచివాలయంలోనే విధులు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు స్పందించాలని ఈ నిరసన వ్యక్తం చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

# మీడియా పై పక్షపాత ధోరణి సమంజసం కాదు!

## - స్పీకర్, ప్రభుత్వం పునరాలోచించాలి !

## - అసెంబ్లీ కవరేజికి అందరికీ అవకాశం ఇవ్వాలి.

అమరావతి, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

రాష్ట్ర శాసనసభ సమావేశాల కవరేజికి కొన్ని పత్రికల, చానళ్ల,రిపోర్టర్లను
అనుమతించకపోవడం సమంజసం కాదని , ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు , ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, ఐజేయూ జాతీయ కార్యదర్శి డీ సోమసుందర్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివ ఏచూరి, సామ్నా రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు, విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు తప్పుపట్టారు. ఆమేరకు సోమవారం వారు ఒక మీడియా ప్రకటన జారీ చేసారు. రాజ్యాంగంలో చట్టసభలకు అత్యున్నత గౌరవం ఉందని, అదే విధంగా పత్రికా రంగానికి కూడా నాలుగో స్థంభంగా కీలకస్థానం ఉందని, శాసనసభ కవరేజికి అన్ని పత్రికల చానళ్ల విలేఖరులకు అవకాశం ఇవ్వాల్సి ఉండగా కొందరికి అనుమతి ఇచ్చి మరికొందరికి ఇవ్వకపోవడం విచారకరమని , మీడియా పట్ల అలాంటి పక్షపాత ధోరణులు కొనసాగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని యూనియన్ నాయకులు ఆ ప్రకటనలో అభిప్రాయ పడ్డారు. ఈ విషయంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ అలాంటి నిర్ణయం తీసుకుంటారని తాము ఊహించలేదని, అపారమైన రాజకీయ అనుభవం, ప్రజాస్వామ్య పరిణతి కలిగిన సభాపతి తమ నిర్ణయాన్ని పునరాలోచించాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

గతంలో వైఎస్ ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో కొన్ని పత్రికలు , ఛానెళ్ల ప్రతినిధులకు శాసనసభ కవరేజికి అవకాశం నిరాకరించడం జరిగిందని , అవే తప్పులను కూటమి ప్రభుత్వం కొనసాగించడం 2024 ఎన్నికల తీర్పులోని ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు. అలాగే ముఖ్యమంత్రి అధికారిక సమావేశాలకు కూడా కొన్ని పత్రికలు చానల్స్ ను పిలవకపోవడం తగదన్నారు. గౌరవ శాసనసభ స్పీకర్, ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునః పరిశీలించి , మీడియా ప్రతినిధులు అందరికీ అవకాశం ఇవ్వాలని , రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు, అసెంబ్లీ సమావేశాలకు టీవీ 9, ఎన్టీవీ, టెన్ టీవీ, సాక్షి టీవీ, సాక్షి పేపర్ తో పాటు మిగిలిన అన్ని చానల్స్, పేపర్స్ కు అనుమతి ఇవ్వాలని సోమవారం వారు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# సిద్ధార్థ విద్యాలయలో ఈ డి ఏ సి సెలబ్రేషన్.

హనుమన్ జంక్షన్ **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

హనుమాన్ జంక్షన్ లోని స్థానిక సిద్ధార్థ విద్యాలయ స్కూల్లో ఈ డి ఏ సి ఉత్సవాన్ని శనివారం మధ్యాహ్నం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ధనలక్ష్మీ మాట్లాడుతూ ఈ డి ఏ సి వారి కరికులం సిద్ధార్థ విద్యాలయలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు నిర్వహించడం గత 8 సంవత్సరాలుగా జరుగుతుంది. ఈ డి ఏ సి యొక్క ముఖ్య ఉద్దేశం క్లాస్ రూమ్ లో వివరణ,ప్రాక్టికల్ తో కూడుకున్న విద్యా భోదన ఈ డి ఏ సి యొక్క ముఖ్య ఉద్దేశం అని అలాగే ఈ విద్యా విధానం లో పిల్లలు అలసట లేకుండా విద్యను అభ్యసించడానికి ఈ డి ఏ సి పబ్లికేషన్ ఎంతో బాగుంది అని గత కొన్ని సంవత్సరాలుగా పిల్లలు, తల్లితండ్రులు సంతృప్తికరంగా ఉన్నారు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పిల్లలు తయారు చేసినటువంటి కొన్ని ప్రయోగాలు క్లాస్ రూమ్ లో పేరెంట్స్ తిలకించి పిల్లల యొక్క జ్ఞానాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో .అబిశాంత్ ఏపీ ,తెలంగాణ , ఈ డి ఏ సి కో




– ఆర్డినేటర్ , . వీణా అకాడమిక్ కో – ఆర్డినేటర్ , రిటైర్డ్ ఈ డి ఏ సి . జి. సత్యనారాయణ గారు, ఏ. రాఘవేంద్రరావు రిటైర్డ్ పి ఈ టి , హనుమాన్ జంక్షన్ ప్రముఖులు సుంకర సుభాష్ చంద్రబోస్ గారు, ప్రిన్సిపాల్ శ్రీమతి ధనలక్ష్మీ, ప్రైమరీ ఇన్చార్జ్ యు. శ్రీదేవి పాల్గొన్నారు.ముందుగా అక్కినేని రాఘవేంద్రరావు మాట్లాడుచూ మండలంలోసిద్ధార్థ విద్యాలయ అత్యంత ఉన్నతమైన స్కూల్ అని పిల్లలను మంచి క్రమశిక్షణలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో స్కూల్ యజమాన్యం, ఉపాధ్యాయులు ఎంతో శ్రమ పడుతున్నారని కొనియాడారు. అలాగే రిటైర్డ్ ఎం ఈ ఓ . జి. సత్యనారాయణ గారు మాట్లాడుచూ పిల్లల చదువు, పెరుగుదల, క్రమశిక్షణ తల్లితండ్రుల యందు కూడా ఆధారపడి ఉంటుంది అని అలాగే సిద్ధార్థ స్కూల్ లో పిల్లలకు చదువు క్రమశిక్షణ మంచి పేరు వున్నదని పిల్లలకు సెల్ ఫోన్లు దూరంగా ఉంచాలని అన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో ఈ డి ఏ సి ప్రతినిదులు అబిశాంత్, . వీణా ప్రసంగిస్తూ ఈ డి ఏ సి బుక్స్ వాడటం వల్ల 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు పిల్లలు మంచి ఇంగ్లిష్ పరిజ్ఞానము, సబ్జెక్ట్ లో నైపుణ్యత పెంపొందించుకొనడం లో దోహద పడతాయని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలు అందమైన ప్రదర్శనలతో ఆహ్లాద పరిచారు. ఈ సందర్భంగా ప్రైమరీ ఉపాధ్యాయులు అందరని సర్టిఫికెట్స్ తో గౌరవించారు. చివరిగా ఇన్చార్జ్ యు. శ్రీదేవి మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్నివిజయవంతం చేసినందుకు తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తాడేపల్లిగూడెంలో ఏఐటీయూసీ కార్మికుల భారీ ధర్నా!



తాడేపల్లిగూడెం **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

కార్మిక సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం దృష్టి సారించాలని డిమాండ్ చేస్తూ భవన నిర్మాణ కార్మికులు, మునిసిపల్ కార్మికులు , ఏరియా ఆస్పత్రి కాంట్రాక్ట్ సిబ్బంది సోమవారం భారీ ధర్నా చేపట్టారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు తాడేపల్లిగూడెంలో ధర్నా నిర్వహించారు. కార్మికులు తమ సంఘాల బ్యానర్లు, ఏఐటీయూసీ పతాకాలతో పెద్ద ఎత్తున తరలి రావడంతో స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణం అంతా కోలాహలంగా మారింది. కార్మికుల నినాదాలతో ఆ ప్రాంతం హెూరెత్తింది. భవననిర్మాణ కార్మికసంఘం, మునిసిపల్ వర్కర్స్ యూనియన్, మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు ఈ ధర్నా జరిగింది. భవననిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలి, గత ఐదేళ్లుగా వెల్ఫేర్ బోర్డులో పెండింగులో ఉన్న 46 వేల క్లెయిమ్ లను పరిష్కరించాలి, మునిసిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలి, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి, కనీస వేతనం ముప్పై ఆరువేల రూపాయలు ఇవ్వాలి, ఏరియా ఆసుపత్రి సిబ్బందికి బకాయి పడిన ఐదు నెలల జీతాలు వెంటనే చెల్లించాలి, పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ. సమస్యలు పరిష్కారం చేయాలి, పెరిగిన అవసరాలకు అనుగుణంగా సిబ్బంది సంఖ్యను పెంచాలి అంటూ కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో యాభై లక్షల మంది భవననిర్మాణ కార్మికులకు సంబంధించిన వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ విషయంలో కూటమి ప్రభుత్వం జాప్యం చేయడం తగదని అన్నారు.చనిపోయిన కార్మిక కుటుంబాల దుస్థితిని దృష్టిలో ఉంచుకొని అయినా వెల్ఫేర్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని కోరారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలలో కార్మిక సమస్యలు ప్రస్తావనకు రావాలన్న ఉద్దేశ్యంతోనే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టామని అన్నారు. అవసరం అయితే ఆందోళనను ఉధృతం చేస్తామని చెప్పారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత వేతన భద్రత కల్పించాలని , కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేయాలని కోరారు, తగిన ప్రత్యామ్నాయం లేకుండా ఆప్కాస్ ను రద్దు చేస్తే మునిసిపల్ కార్మికులు తిరిగి కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి బతకాల్సి ఉంటుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రి సిబ్బందికి ఐదునెలల జీతాల బకాయిలు చెల్లించాలని, వారికి కనీస వేతనం ఇవ్వాలని కోరారు. భవననిర్మాణ కార్మికసంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరిస్తామని ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతున్నామని అన్నారు. జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచినా భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ జరగక పోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని , వెంటనే బోర్డును పునరుద్ధరించాలని, పెండింగ్ క్లెయిమ్ లను త్వరగా పరిష్కారం చేయాలని కోరారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ కార్యనిర్వహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.లక్ష్మీనారాయణ , తదితరులు మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాలు చేయడం తప్ప వేరే మార్గం లేదని అన్నారు.

కార్యక్రమానికి భవననిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు అంకం భాస్కరరావు , అత్తిలి బాబీ , రౌతు శ్రీనివాసరావు, చల్లా శ్రీనివాస్, శెట్టి సింహాచలం, కాకర్ల రాంబాబు , రెడ్డి శ్రీనివాస్, కోడె సాయి బాలాజీ, పర్ణా సతీష్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అల్లం కుమారస్వామి, ముత్యాల జగదీశ్ , అల్లం వీర వెంకటలక్ష్మి, ఏడిద నానీ, తాడికొండ కనక మహాలక్ష్మి, కొడమంచిలి చంద్రరావు, కే. కాటమ రాజు, ఉప్పాటి నాగరాజు, ఏరియా ఆసుపత్రి యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, సురేష్, కుమారి, రమణమ్మ , నాగేంద్ర తదితరులు నాయకత్వం వహించారు. జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం పిలుపు మేరకు పట్టణంలోని పలు వార్డులలో గ్రామాలలో వార్డు, గ్రామ సచివాలయాలలో భవననిర్మాణ కార్మికసంఘం నాయకులు , కార్మికులు ప్రదర్శనలు జరిపి వినతిపత్రాలు అందచేసారు.

# పీపుల్స్ సర్వే సమర్ధవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ నాగరాణి



భీమవరం :**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

పీపుల్ సర్వేని సమర్ధవంతంగా నిర్వహించాలి, సంక్షేమ పథకాలకు పి–4 సర్వే ఎలాంటి అడ్డంకి కాదు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రగతి పథంలో నడిపించి, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన పీపుల్ సర్వేని జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. పి–4 విధానం (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్) ద్వారా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి జీవన ప్రమాణాలలో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడానికి నిర్వహించే సర్వే అన్నారు. ప్రతి ఇల్లు పేదరికాన్ని అధిగమించి ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పి–4 పాలసీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పి4 విధానాన్ని అవలంభిస్తున్నదన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడంలో భాగంగా పక్కా గృహం, విద్యుత్ సౌకర్యం, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, స్థిర, చర ఆస్తులు లేని వారిని గుర్తించి అర్హులుగా చేర్చాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలలో గతంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన సమాచారం ను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. స్వర్ణ ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి ఈ పీపుల్ సర్వే అత్యంత ప్రామాణికంగా నిలుస్తుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ, ఈ సర్వేని మండల, నియోజకవర్గ స్థాయిలో అత్యంత పారదర్శకంగా, సమర్ధవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి,డ్వామా పి డి డా: కె.సిహెచ్ చెప్పారు, డి ఆర్ డి ఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా ఫారెస్ట్ అధికారి ఆశ కిరణ్, డిఈఓ ఇ.నారాయణ, ఏపీసి పి.శ్యాంసుందర్, హౌసింగ్ పి డి వై. హరిహర నాథ్, డిపిఓ బి.అరుణశ్రీ, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏవి అప్పారావు, డిఎం అండ్ హెచ్ ఓ బి.భానునాయక్ బి.జిల్లా విద్యుత్ శాఖ అధికారి రఘునాథ్ బాబు, ఎల్డిఎం ఎ.నాగేంద్రప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, జిల్లా పసుపు వద్దకు శాఖ అధికారిడా.కె. మురళీకృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.రామాంజనేయ రాజు, జిల్లా బి సీ సంక్షేమ శాఖ అధికారి గణపతి రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ డి.పుష్ప రాణి, పంచాయతీరాజ్ ఎస్ఈ కె.శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ అధికారి బి.నాగేశ్వరరావు, ఫిషరీస్ అధికారి ఆర్ వి ఎస్ వి ప్రసాద్, జిల్లా చేనేత అధికారి కె.అప్పారావు, డి సి హెచ్ ఎస్ డా. ఎం.సూర్యనారాయణ, జిల్లా మైన్స్ అధికారి రవికాంత్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సూపరింటెండెంట్, ఎ.అనంతలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖో ఖో విజేత అప్పనవీడు హైస్కూల్ విద్యార్థులు

దెందులూరు**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



దెందులూరు నియోజకవర్గస్థాయి ఖో ఖో పోటీలలో ప్రథమ స్థానం పొందిన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పనవీడు విద్యార్థులకు అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని తోట పుష్పావతి గారు విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలోను రాణించాలని కోరారు.పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మారుపోయిన కోటేశ్వరరావు గారు విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సాహక బహుమతులను అందించారు.రన్నింగ్ 200 మీటర్ల పోటీలలో తృతీయ స్థానమును, లాంగ్ జంప్ లో తృతీయ స్థానమును సాధించారు. శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎమ్. నాగేశ్వరరావు గారిని, స్థానిక రిటైర్డ్ పిడి గారపాటి విజయకుమార్ గారిని ఎస్ఎంసి చైర్మన్ మొగంటి లక్ష్మీ దుర్గ, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామంలో విషాదం..



బాపులపాడు **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

వీరవల్లి గ్రామపంచాయతీ శివారు కొమ్మూరు పోలవరం కాల్వలో చేపల గేలం వేయటానికి వెళ్ళిన తమ్ముడు కొడుకుల తో పెదనాన్న... చాపల గ్యాలం ఇరుక్కుపోవడంతో కాలువలోకి దిగిన యువకుడు... లోతు అందకపోవడంతో కాలుజారి కాలంలో కొట్టుకుపోయిన యువకుడు... ఒకరిని కాపాడుకుపోయి మరొకరు కూడా కాలువలో దిగి ఇద్దరు గల్లంతు.. దూరంగా ఉన్న పెదనాన్న ఇద్దరినీ కాపాడబోయి ఈతరాక వెనుతిరిగిన వైనం... సమాచారం అందించడం తో సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొన్న వీరవల్లి ఎస్.ఐ శ్రీనివాసులు... ఘజ ఈతగాళ్లతో ఇద్దరు యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.. విగత జీవులుగా ఉన్న యువకులను వెలికి తీసిన గజ ఈతగాళ్లు... కోడూరుపాడు గ్రామానికి చెందిన షేక్ నాగూర్ బాషా, (16) , షేక్ షరీఫ్ (16) లుగా గుర్తింపు... పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.

# హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య పాఠశాల నందు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం




హనుమాన్ జంక్షన్**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఈనెలకు సంబంధించి" ఫ్యామిలీ బ్లూమ్" " మై ఫ్యామిలీ మై ఫ్రెండ్ "అనే నినాదంతో రెస్పెక్ట్ యువర్ పేరెంట్స్ అండ్ గ్రాండ్ పేరెంట్స్ అనే కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగతులకు సంబంధించి తల్లిదండ్రులు హాజరయ్యారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులను గౌరవిస్తూ, వారి కాళ్లు కడిగి ఆశీర్వచనాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పార్థసారధి, రీజనల్ ఇంచార్జ్ సి. హెచ్. ఉదయభాస్కర్, ఏలూరు జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ సి. హెచ్. వెంకటేశ్వరరావు, పాఠశాల ఏవో రమణ, డీన్ మౌలాలి, సి బ్యాచ్ ఇంచార్జ్ మురళి, స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఇంచార్జ్ కుసుమ పాల్గొన్నారు. పెద్దలను గౌరవించడం మన సంప్రదాయం కాబట్టి వారిని గౌరవించి వారి ఆశీర్వచనాలు పొందాలని పాఠశాల ప్రిన్సిపల్ వి.రాజేష్ తెలియజేశారు.

# మద్యం సీసాల స్వాధీనం వ్యక్తిపై కేసు నమోదు



పాలకోడేరు:**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

భీమవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలోగల పాలకోడేరు మండలం పాలకోడేరు గ్రామంలో ఇరగవరపు శ్రీనివాసరావు అనే వ్యక్తి వద్ద నుండి ఆరు మద్యం సీసాలను (180 ఎం.ఎల్ పరిమాణం కలిగిన) స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భీమవరం ఎక్సైజ్ సీఐ కె. బలరామరాజు తెలియజేశారు.

# ఈ నెల 28 జాతీయ సైన్సు దినోత్సవం

హనుమాన్ జంక్షన్ : **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



ఈ నెల 28 జాతీయ సైన్సు దినోత్సవ సందర్భంగా మానవతా హనుమాన్ జంక్షన్ శాఖ వారు తమ పరిధిలోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లాభాలు నష్టాలు అనే అంశముపై పోటీలు సోమవారం మానవతా కార్యాలయంలో నిర్వహించారు. జడ్జీలుగా ఘంటా సత్యనారాయణ, కొట్నాని రామచంద్రరావు , డాక్టర్ లలిత కామేశ్వరి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు, వివిధ పాటశాలల ఉపాధ్యయులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగ సందర్భంగా సిరిమాను చెట్టు ఊరేగింపులో పాల్గొన్న మంత్రి సంధ్యారాణి.

సాలూరు( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)





. సాలూరు గ్రామ దేవత అయిన శ్రీ శ్రీ శ్యామలాంబ అమ్మవారి వార్షిక పండగను 15 సంవత్సరాల విరామం తర్వాత మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో మే 18, 19, 20 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా, సంప్రదాయ పద్ధతిలో సిరిమాను చెట్టు ఊరేగింపును ఏర్పాటు చేయాలని.కమిటీ.నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి గారు మాట్లాడుతూ, “శ్రీ శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగలో భాగంగా సిరిమాను చెట్టు ఊరేగింపు అనేది ఎంతో ఘనంగా, వైభవంగా, భక్తిశ్రద్ధలతో, సంప్రదాయంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ ఉత్సవం ద్వారా సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తూ, భక్తుల ఆధ్యాత్మిక అనుభూతిని పెంచేలా ఉంటుంది” అని మంత్రి సంధ్యారాణి గారు పేర్కొన్నారు.సిరిమాను చెట్టు ఊరేగింపురూట్.మ్యాప్.సాలూరు పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ.నుండి.ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి శ్రీ శ్యామలాంబ అమ్మవారి గుడి, శివాజీబొమ్మజంక్షన్,.బోసుబొమ్మ జంక్షన్, మామిడిపల్లి జంక్షన్, డబ్బివీధి కె హెచ్ స్కూలు,డబ్బివీధి.రామమందిరం, పెదకోమటి పేట, కోటవీధి దుర్గమ్మ గుడి, శ్రీ వేంకటేశ్వర డీలక్స్ సెంటర్, మెయిన్ రోడ్, గొల్లవీధి, బోసుబొమ్మ సెంటర్, శివాజీబొమ్మజంక్షన్,నాయుడువీధి రామమందిరం వరకు కొనసాగింది ఈ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి. భర్త విజయ్ కుమార్.టిడిపి పట్టణ అధ్యక్షులునిమ్మది.తిరుపతిరావు. శ్యామలాంబ ఉత్సవ కమిటీ.అధ్యక్షులు.అక్కిన.అప్పారావుమున్సిపల్ కౌన్సిలర్లు. వైకుంఠపు హర్షవర్ధన్. బంధపు సీతమ్మ. డబ్బి. కృష్ణారావు. సాలూరు మండల పార్టీ అధ్యక్షులు ఆముదాల %అ%పరమేశ్వరరావు. టిడిపి నాయకులు. చందర్రావు తదితరులు పాల్గొని అమ్మవారి సిరిమానుకు ప్రత్యేక పూజలు చేశారు.

# నిన్న సాలూరు పట్టణ పురవీధుల్లో కనుల పండువగా సిరిమాను చెట్టు ఊరేగింపు

## సిరిమాను చెట్టుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర.

సాలూరు. ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



.మే నెలలో జరగనున్న సాలూరు గ్రామదేవత శ్యామలాంబ తల్లిలి పండగ నేపథ్యంలో ఆదివారం పట్టణంలో ఘనంగా సిరిమాను చెట్టును ఊరేగించారు.అమ్మవారి ఆలయానికి సమీపంలో ఉన్న ఆ చెట్టుకు ముందుగా అనువంశిక ధర్మకర్త విక్రమ చంద్రసన్యాసిరాజులి గారు సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు.పట్టణంలో తీసుకువచ్చిన సిరిమాను చెట్టు వద్ద ఈరోజు ఉదయం అనువంశిక ధర్మకర్త విక్రమ చంద్రసన్యాసిరాజు గారితో జన్ని కుటుంబీకులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం%ు%మాజీ గిరిజన సంక్షేమ శాఖా మాత్యులు పీడిక.రాజన్నదొర ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పువ్వుల ఈశ్వరమ్మ. మాజీ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు పువ్వుల నాగేశ్వరరావు.వైసీపీ పట్టణ అధ్యక్షులు. వంగపండు అప్పలనాయుడు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్. గిరి రఘు. వైసీపీ నాయకులు. మండల ఈశ్వరరావు. ఎర్ర ఆదినారాయణ. యువత తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే జోగారావు.





పార్వతీపురం. ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

పార్వతీపురం నియోజకవర్గం, బలిజిపేట మండలం వైసిపి మహిళా అధ్యక్షులు, పదమాయవలస గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు శ్రీమతి మంతిని దుర్గేశ్వర (చంటమ్మ), శ్రీ సింహాచలం దంపతుల ఏకైక కుమార్తె చి, సౌ, రేష్మ నీ పెండ్లి కుమారుడు బొబ్బిలి బుడా చైర్మన్ శ్రీ తెంటు లక్ష్మునాయుడు కి ఇచ్చి చేయుచున్న వివాహ మహోత్సవం కార్యక్రమం నేడు విశాఖపట్నం రుషికొండ ఏ1 ఫంక్షన్ హాల్లో జరగగా ముఖ్య ఆహ్వానితులుగా మాజీ శాసనసభ్యులు శ్రీ అలజంగి జోగారావు గారు నియోజకవర్గ వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులుతో కలిసి పాల్గొని నూతన వధూవరులు మనసారా ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం రూరల్ %ు% అర్బన్ మండలాల నుంచి పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశక్తి ఛానల్ ప్రారంభోత్సవం

## శివరాత్రి వేడుకలను సందర్శించి మహాన్యూస్ అధినేత వంశీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సత్యానందరావు






విజయవాడ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మహాన్యూస్ ఛానల్ వారి మహాభక్తి ఛానల్ ప్రారంభ మరియు శివరాత్రి వేడుక పనులను సందర్శించి అధినేత వంశీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సత్యానందరావు%ౌ

% ఈ నెల 26 న మహాన్యూస్ అధినేత వంశీ ఆధ్వర్యంలో మహా శివరాత్రి మహాజాగారణ మరియు మహాశక్తి ఛానల్ ప్రారంభోత్సవం జరగనున్న విజయవాడ ప్రాంగణంలో ఛానల్ అధినేత మారెళ్ల వంశీని కలిసి శుభాకాంక్షలు తెలిసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

# హరహర మహాదేవ

## ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రాల్లో ఒకటైన స్థానిక స్వయంభూ గౌరీశ్వరాలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. విశేష అలంకరణలో స్వయంభూ గౌరీశ్వరుడు నేటి నుంచి చోడవరం స్వయంభూ గౌరీశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలు

చోడవరం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రాల్లో ఒకటైన స్థానిక స్వయంభూ గౌరీశ్వరాలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. ఆరు వందల సంవత్సరాల పైబడి చరిత్ర కలిగిన గౌరీశ్వరాలయంలో జరిగే శివరాత్రి ఉత్సవాలు వచ్చే నెల ఒకటో తేదీ వరకు కొనసాగుతాయి. ఉత్సవ కమిటీ చైర్మన్ గూనూరు సురేశ్ సారథ్యంలోని ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతి ఆ?ధ్వర్యంలోని అర్చక బృందం ఇప్పటికే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఏటా గౌరీశ్వరాలయం వద్ద జరిగే ఈ జాతరకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతుండడం విశేషం. ఈ ఆలయానికి కొడమంచిలి వంశీకులు ప్రధాన అర్చకులుగా వ్యవహరిస్తూ వస్తున్నారు.



గౌరీశ్వరాలయానికి ఆరు వందల ఏళ్ల చరిత్ర

పట్టణంలోని స్వయంభూ గౌరీశ్వరాలయానికి ఆరు వందల సంవత్సరాల చరిత్ర ఉంది. స్థల పురాణం ప్రకారం.. సుమారు ఆరు వందల సంవత్సరాల క్రితం ఈ ప్రాంత పాలకుడు గౌరీశ్వరుడు అనే శివభక్తుడికి శివుడు కలలో కనిపించి కోటకు తూర్పుదిక్కున గంగాదేవితో కలిసి కొలువై ఉంటానని చెప్పారు. తరువాత కలలో కనిపించిన ప్రదేశంలో రాజు తవ్వకాలు నిర్వహించగా, చుట్టూ గంగతో నిండి ఉన్న ప్రదేశంలో నాలుగు అడుగుల ఎత్తైన శివలింగం కనిపించింది. అదే ప్రాంతానికి కొద్ది దూరంలో నందీశ్వరుడి విగ్రహంతో పాటు ద్వారపాలకుల విగ్రహాలు కనిపించాయి. దీంతో విగ్రహాలు, శివలింగం కనిపించిన ప్రదేశంలో రాజు గౌరీశ్వరుడు శివాలయాన్ని నిర్మించి ఘనంగా పూజలు నిర్వహించారు. అయితే కాలక్రమంలో చోళరాజుల పాలనలో ఈ ప్రాంతంలో తురుష్కులు సాగించిన దండయాత్ర సందర్భంగా ఈ శివాలయం ఆక్రమణకు గురైంది. తురుష్కుల దాడిలో ఆలయంలోని శివలింగం ధ్వంసం కావడంతో ఆగ్రహించిన నందీశ్వరుడు తురుష్కుని సేనలను తొక్కి చంపినట్టు చెబుతారు. ఆ తరువాత రాజు గౌరీశ్వరుడు ధ్వంసమైన శివలింగం స్థానంలో కొత్త లింగం ప్రతిష్ఠించాలని చేసిన ప్రయత్నాలకు అడ్డుచెప్పిన శివుడు శివలింగానికి యథావిధిగానే ఉంచాలని ఆదేశించడంతో అప్పటి నుంచి శిథిల శివలింగానికే పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఆలయంలో తురుష్కుల దాడికి గురైన శివలింగమే ఇప్పటికీ ఉంది. స్వయంగా భువి నుంచి బయటపడినందున ఈ ఆలయం స్వయంభూ ఆలయంగానూ, రాజు గౌరీశ్వరుడి పేరుతో కలిసి వచ్చేలా ఈ ఆలయం స్వయంభూ గౌరీశ్వరాలయంగా పిలుస్తారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా గౌరీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చనలు జరగనున్నాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు

రావులపాలెం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో జరిగిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అభ్యర్థించారు.కూటమి నాయకులు, కార్యకర్తలు కలసి కట్టుగా పని చేసి నియోజకవర్గంలో అధిక మెజారిటీ సాధించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్సస్ ఉద్యోగుల ఆందోళన

## రుషికొండ ఐటీ పార్కులో హిల్ నంబర్ 2పై గల ‘పల్సస్’ హెల్త్ టెక్ కంపెనీ ఉద్యోగులు జీతాల కోసం సోమవారం ప్రధాన ద్వారం ఎదుట ఆందోళనకు దిగారు.

సాగర్‌నగర్, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

రుషికొండ ఐటీ పార్కులో హిల్ నంబర్ 2పై గల ‘పల్సస్’ హెల్త్ టెక్ కంపెనీ ఉద్యోగులు జీతాల కోసం సోమవారం ప్రధాన ద్వారం ఎదుట ఆందోళనకు దిగారు. నాలుగు నెలల జీతం తక్షణం చెల్లించాలని, పీఎఫ్ విత్‌డ్రా చేసుకునేలా అవకాశం ఇవ్వాలని, ఉద్యోగుల పట్ల యాజమాన్యం వ్యవహరిస్తున్న నిరంకుశత్వ వైఖరి విడనాడాలని, శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలని ఈ సందర్భంగా ఉద్యోగులు నినాదాలు చేశారు. నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని, మానసికంగా ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. జీతాల గురించి అడిగితే మరుసటిరోజు ఉద్వాసన పలుకుతున్నారన్నారు. ఆ కారణంతోనే ఇటీవల చాలామందిని హైదరాబాద్ యూనిట్‌కు బదిలీ చేశారన్నారు. తమకు జీతం చెల్లించపోగా, తిరిగి తమనే రెండు వేల రూపాయలు కట్టాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారన్నారు. ఉద్యోగుల ఆందోళన గురించి సమాచారం అందడంతో పోతినమల్లయ్యపాలెం సీఐ బాలకృష్ణ, ఎస్ఐ కె.భాస్కరరావులు కంపెనీ వద్దకు చేరుకున్నారు. యాజమాన్యానికి, ఉద్యోగులకు మధ్య చర్చల కోసం విఫలయత్నం చేశారు. అయితే యాజమాన్యం దిగిరాకపోయేసరికి ఉద్యోగులు ఆందోళన ఉధృతం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

# రాజకీయాలకు అతీతంగా పదవులకే వన్నె తెచ్చిన బండారు వెంకన్న పాత్రుడు( చిన్నదొర)

కే కోటపాడు( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



రాజకీయాలకు అతీతంగా పదవులకే వన్నెతెచ్చిన నాయకుడిగా బండారు వెంకన్న పాత్రుడు (చిన్నదొర) ప్రజలకు గుర్తుండిపోయారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు కొనియాడారు. సోమవారం మండలంలోని గొండుపాలెం గ్రామంలో స్వర్గీయ బండారు వెంకన్న పాత్రుడు పెద్దకర్మ జరిగింది. రాజకీయాలకతీతంగా వ్యవహరించి అజాతశత్రువు గా పేరు పొందారని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. డిసిసిబి డైరెక్టర్ గా, చౌడువాడ పిఎసిఎస్ అధ్యక్షునిగా, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గా పదవులు నిర్వహించిన చిన్నదొర ఏనాడు పదవుల కోసం పాకులాడలేదని సీనియర్ తెలుగుదేశం నాయకులు బత్తి వెంకటరమణ తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్స్ లర్ ముర్రు ముత్యాల నాయుడు వీఆర్వోలు సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఈర్ల శ్రీరామమూర్తి ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ తో పాటు అన్ని పార్టీలకు చెందిన జిల్లా వ్యాప్తంగా గల పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

కొయ్యూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)






నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గిడ్డి ఈశ్వరి నేతృత్వంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటి చేస్తున్న శ్రీ పాకలపాటి రఘువర్మ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని కొయ్యూరు మండలం .యూ చిండిపాలెం.పలకజీడి స్కూల్ కు వెళ్లి ఉపాధ్యాయులను కోరడం జరిగింది

# దర్జాగా అటవీ రెవెన్యూ భూములు కబ్జా చోద్యం చూస్తున్న అటవీ శాఖ రెవిన్యూ అధికారులు

గొలుగొండ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)





గొలుగొండ మండలం కొంగసింగి రెవిన్యూ పరిధిలో అటవీ భూములు రెవెన్యూ భూములు దర్జాగా కబ్జా చేస్తున్న అధికారులు మాత్రం స్పందించడం లేదు పంట కాలువలు వ్యవసాయ కందకాలను కలిపేసుకుంటూ సదును పేరుతో గ్రావెల్ అమ్ముకుంటూ అనుమతులు లేకుండా కొండ ప్రాంతంలో బ్లాస్టింగ్ లు పెడుతూ బ్లాస్టింగ్ చేయగా వచ్చిన రాయిని కొమ్ముక తారు రోడ్డు పక్కనే పంట కాలువను కప్పేస్తున్నారు బ్లాస్టింగ్లకు ఎవరు అనుమతి ఇచ్చారన్న దానిపై స్పష్టత లేకుండా చుట్టుపక్కల ఉన్న రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారు ఈ విషయంపై కలెక్టర్కు ఫిర్యాదు చేసిన స్థానిక అధికారులు అండదండలతో విచ్చలవిడిగా పెద్ద పెద్ద మిషన్లు లారీల సహాయంతో యదేచ్చగా ఆక్రమణలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు

# ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ రఘువర్మ మద్దతుగా మద్దతుగా ప్రచారం

కొయ్యూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)






అల్లూరి సీతారామ జిల్లా పాడేరు నియోజకవర్గం లో ఉత్తరాంధ్ర ఉ పాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ రఘువర్మ మద్దతుగా మద్దతుగా పెద్ద మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాల మరియు నడింపాలెం బాలుర ఆశ్రమ పాఠశాల మరియు శరభన్న పాలెం బాలుర ఆశ్రమ పాఠశాల లో రేపు జరగబోయే 27 2 2025 జరగబోయే ఉ పాధ్యాయుల ఎమ్మెల్సీ తరపున ప్రసారంగా తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి లోత భీమరాజు అరకు పార్లమెంటు ఆర్గనైజర్ కార్యదర్శి సుమ్మర్ల సాంబశివరావు మండల మహిళా కార్యదర్శి గాం రమాదేవి శరభన పాలెం ఏరియా ఇన్చర్జ్ దారకొండ నారాయణమూర్తి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ తరపున కూటం ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి పాకలపాటి రఘువర్మ తమ అమూల్యమైన ఓటు ముద్ర వేసి అత్యంత మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరుతూ ప్రసారం చేయడమైనది ప్రతి ఒక్క ఉపాధ్యాయుల మిత్రులకు కోరడమైనది

# మాజీ ఎమ్మెల్యే అల్లు ఏరుకు నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర.

సాలూరు. ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



సాలూరు మాజీ ఎమ్మెల్యే క్రీ.శే.అల్లు.ఎరుకు నాయుడు గారి విగ్రహానికి పూల%జ%మాలలు వేసి నివాళులర్పించిన మాజీ డిప్యూటి సీఎం రాజన్నదొర సాలూరు నియోజకవర్గానికి క్రీ.శే.ఎరుకునాయుడు గారు 2వ ఎమ్మెల్యే కావడం విశేషం 1955లో జరిగిన ఎన్నికల్లో సాలూరు అసెంబ్లీ నియోజకవర్గం(జనరల్) నుంచి ఎమ్మెల్యేగా ప్రజా సోషలిస్ట్ పార్టీ తరుపున అల్లు.ఎరుకు నాయుడులి గారు పోటీ చేసి ఓటమి చెందారు.సాలూరు పట్టణం అల్లువీధిలో ఉన్న క్రీ.శే.అల్లు.ఎరుకు నాయుడు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ డిప్యూటి సీఎం%ఢ%మాజీ గిరిజన సంక్షేమ శాఖా మంత్రి వీడిక.రాజన్నదొర గారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు. 1955లో జరిగిన సాలూరు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో జనరల్ కేటగిరిలి లో కూనిశెట్టి.నారాయణ దొరలి గారితో పోటీ చేసి ఎరుకునాయుడు గారు ఓటమి చెందారు.తిరిగి 1962 సం.లో జరిగిన ఎన్నికల్లో శ్రీ రాజాలక్ష్మీనరసింహ నారాయణ రాజులి గారితో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు.ఈయన సాలూరు నియోజక వర్గానికి 2వ ఎమ్మెల్యే కావడం విశేషం ఈ ఎన్నికల తరువాత సాలూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎస్టీ నియోజక వర్గంగా మారి నేటికి అదే కొనసాగుతుంది.అని అయన సేసిన సేవలును కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు వంగపండు అప్పలనాయుడు. మున్సిపల్ కౌన్సిలర్లు గొర్లె. జగన్ మోహన్ రావు.తాడ్డి.అప్పలనాయుడు.వైసీపీ సీనియర్ నాయకులు. మండల. ఈశ్వరరావు, పిరిడి రామకృష్ణ. అల్లు శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజశేఖర్‌కి మద్దతుగా కూటమి నాయకులు ప్రచారం

ఆలమూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ కు మద్దతుగా మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన పలువురు కూటమి నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో పట్టభద్రుల ఇంటింటా ప్రచారం నిర్వహించి కూటమి అభ్యర్థి రాజశేఖర్కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను), గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), నామాల సూరిబాబు, మేడపాటి రామారెడ్డి, చింతలపూడి శ్రీనివాస్, మల్లిడి సూర్యనారాయణ రెడ్డి, రేలంగి రాంబాబు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో అన్ని ఇసుకరీచులు వద్ద ఇటువంటి ఆటంకం లేకుండా ఇసుక సరిపడా చేయాలి. ట్రాక్టర్ యజమానులు. భావన నిర్మాణ కార్మికులు.

సాలూరు. ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)




పాచిపెంటమండలంలో అన్ని ఇసుక రీచుల వద్ద ఎటువంటి ఆటంకం లేకుండా ఇసుక సరఫరా చేయాలని కోరుతూ పాచిపెంట మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఇసుక ట్రాక్టర్ యజమానులు భావన నిర్మాణ కార్మికులు. మజ్జి వెంకట్రావు ధనరాజ్. ఎం పాపారావు చిన్న యశ్వంత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది అనంతరం తాసిల్దార్ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక తరలింపు సందర్భంగా కొంతమంది వ్యక్తులు ఆటంకపరుస్తున్నారని దీని కారణంగా అన్ని విధాల నష్టపోతున్నామని ప్రభుత్వం ఒకపక్క ఇసుక సరఫరా ఉచితంగా చేస్తామని చెప్తున్న ఇటువంటి ఇబ్బందులు వల్ల తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయని ఉచితంగా ఇసుక సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు ఈ సందర్భంగా. వీరికి మద్దతుగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ. అని ఇసుక రీచ్ ల వద్ద ఉచితంగా ఇసుక సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు దీనికి తాసిల్దార్ గారు పర్యవేక్షణలో ఎటువంటి గొడవలు లేకుండా ఆదేశాలు జారీ చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు గతంలో ఇసుక ఆటంకం వలన అనేకమందికి ఉపాధి లేక కష్టాలు ఎదుర్కొన్నారని భవిష్యత్తులో పనులకు ఆటంకం లేకుండా ఉండాలంటే అన్ని ఇసుక రీచ్ ల వద్ద ప్రభుత్వం గొడవలు లేకుండా అందరికీ సరఫరా చేసి ఇసుక ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు జిల్లా కలెక్టర్ కూడా ఇసుక రీచ్యుల విషయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళనలో కొనసాగిస్తామని వీరు తెలిపారు.

# భూ వివాదం స్థలంపై ఇరువు వర్గాలపై బైండోవర్ కేసు నమోదు చేసిన కృష్ణ దేవి పేట ఎస్ఐ తారకేశ్వరరావు



గొలుగొండ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మండలంలో గల సిహెచ్ నాగపురం పంచాయతీ పల్లావూరు గ్రామంలో వివాదంలో ఉన్నటువంటి స్థలం కు సంబంధించి రెవెన్యూ వారి వద్ద పెండింగ్లో ఉండగా ఈరోజు గొడవ జరగగా ఫిర్యాది పల్లా దేముడు అను వారి యొక్క పాక ధ్వంసం చేశారని ఫిర్యాదు పై కేసు నమోదు చేయడమైనది. మరియు ఫిర్యాది పల్లా లోవరాజు అనే వ్యక్తి అతను పై పళ్ళ మనీష్ అనే వ్యక్తి దాడి చేశాడనే ఫిర్యాదు పై కూడా పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు . మరియు గోల్కొండ డిటి గారిని రెవెన్యూ సిబ్బందిని గ్రామములో వివాద స్థలము వద్దకు తీసుకువెళ్లి రెండు వర్గాల వారి వద్ద నుండి సంబంధిత డాక్యుమెంట్లు వెరిఫై చేసి , గొడవలు జరక్కుండా బౌండోవర్ చేయడమైనది. గ్రామంలో పోలీస్ పికెట్ కూడా ఏర్పాటు చేయడమైనది అని ఎస్ఐ తెలిపారు

# అభివృద్ధిపై సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలి

## జిల్లా కలెక్టర్ నాగరాణి

భీమవరం:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



నియోజకవర్గాల వారీగా అభివృద్ధికి సమగ్ర "నియోజకవర్గ దార్శనిక ప్రణాళిక"ను రూపొందించి అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "నియోజకవర్గ దార్శనిక ప్రణాళిక" రూపకల్పనకు ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని అధికారులకు వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నియోజకవర్గం వారీగా దార్శనిక ప్రణాళిక రూపకల్పనలో నియోజకవర్గ జనాభా, భౌగోళిక, ఆర్థిక, మౌలిక సదుపాయాలు యొక్క సమగ్ర అవగాహనతో ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రధాన సహజ వనరులు అయిన నది, పర్యాటక ప్రదేశాలు, వ్యవసాయ మండలాలు, పారిశ్రామిక ప్రాంతాలు, ప్రముఖ ప్రదేశాలు మొదలైనవి పరిగణలోనికి తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రొఫైల్ ను ప్రస్తావిస్తూ నియోజకవర్గం యొక్క స్థానం, ప్రాంతం, భూభాగం, సహజ వనరులపై వివరాలు వంటి సంక్షిప్త సమాచారాన్ని చేర్చాలని తెలిపారు. ప్రస్తుత జనాభా గణాంకాలు, అక్షరాస్యత రేటు, శ్రామిక శక్తిలో స్త్రీ, పురుషులు భాగస్వామ్యం పొందుపరచాలన్నారు. ప్రస్తుత ఆరోగ్య సంరక్షణ, విద్య, గృహ సౌకర్యాల స్థితి, రవాణా, నీటి సరఫరా, విద్యుత్, ప్రజా సౌకర్యాలను చేర్చడంతో పాటు ప్రత్యేకమైన పర్యావరణ, సాంస్కృతిక అంశాలను హైలైట్ చేసి చూపాలన్నారు. నియోజకవర్గం యొక్క అభివృద్ధికి దార్శనిక ప్రణాళిక, అమలు రోడ్‌మ్యాప్ ను కూడా తెలియజేయాలన్నారు. ప్రతి రంగానికి స్వర్ణ ఆంధ్ర యొక్క పది సూత్రాలు లక్ష్యాలు, సూచనలను పరిగణలోనికి తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని ఏదైనా ప్రాజెక్ట్ రాష్ట్ర బడ్జెట్ కింద కేటాయింపు జరగని పక్షంలో ఆ ప్రాజెక్ట్ పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ మోడ్‌లో ప్రతిపాదిస్తున్నట్లు స్పష్టంగా పేర్కొనాలన్నారు. ప్రతి రంగంలో కొనసాగుతున్న అప్‌గ్రేడేషన్, కొత్త ప్రాజెక్టుల వివరాలను నిర్ణీత పట్టికలో పట్టికలో పేర్కొనవలసి ఉంటుందన్నారు. అన్ని కుటుంబాలకు ప్రాథమిక సౌకర్యాలను అందించడం, ప్రధాన ప్రాధాన్యత, సేవా రంగ అభివృద్ధి ప్రణాళికలను తదనుగుణంగా బలోపేతం చేసేలా అన్ని రంగాలలో సరాసరి 15 శాతం వృద్ధి రేటును సాధించడానికి దోహదపడే ప్రాజెక్టులను రూపొందించాలన్నారు. స్థిరమైన వృద్ధి, ఆధునిక మౌలిక సదుపాయాలు మరియు సమ్మిళిత అభివృద్ధిని నడిపించడానికి విజన్ ప్లాన్ 2024-2029ని అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత హొమియో వైద్య శిబిరం

హనుమాన్ జంక్షన్ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



హనుమాన్ జంక్షన్ లో సోమవారం ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ అధ్వర్యంలో ఏలూరు రోడ్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆర్యవైశ్య కళ్యాణ మంటపం లో ఉచిత మేఘా హొమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగిన ఈ శిభిరం 200 మందికి పైగా రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరందరికీ మందులు ఉచితంగా అందించారు. ఈ వైద్య శిబిరం లో డాక్టర్ ధుబాషి రమేష్, డాక్టర్ దుబాషి సుభాషిణి, డాక్టర్ విస్తువర్ధన్ పాల్గొని పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ ప్రెసిడెంట్ వెత్సా వేంకటేశ్వరరావు, సెక్రెటరీ నారికమిల్లి ప్రసాద్, ట్రజరర్ గార్లపాటి రామకృష్ణ, ఆర్యవైశ్య ప్రముఖులు పైడి సుధాకర్, కొనకళ్ళ రాజశేఖర్, బొమ్మిశెట్టి రామారావు, కంభంపాటి శ్రీనివాసరావు, చామర్తి రాంబాబు, అయితా శ్రీనివాసరావు, మిట్టపల్లి తేజ, కొంజేటి వేంకటేశ్వరరావు, చామర్తి లోకనాథ్ ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు

# దివాన్ చెరువు గ్రామంలో ప్రమాదవశాత్తు డ్రైనేజీలో పడి వ్యక్తి మృతి

:రాజానగరం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



తూర్పుగోదావరి జిల్లా రాజనగరం మండలం దేవాన్ చెరువు గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం అదే గ్రామానికి చెందిన కొత్తపల్లి చంద్రబోస్ పెద్ద కుమారుడు కొత్తపల్లి దుర్గాప్రసాద్ ప్రమాదశాత్తు డ్రైనేజీలో పడి చనిపోయాడు. తన కుమారుడు చనిపోయిన విషయం తెలియ గానే ఆ తల్లి తల్లాడిల్లింది ఆ కుటుంబం అంతా కన్నీటి విషాదంలో మునిగిపోయా రు ఇప్పటికే వారి కుటుంబం ఆర్థిక పరిస్థితుల్లో కొట్టుమిట్టలాడుతున్నారు మృతుడు దుర్గాప్రసాద్ పెన్షన్తో సగం ఆ కుటుంబం ఆధారపడేది మృతుని కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే స్వచ్ఛంద సంస్థలు అలాగే గ్రామంలో ఉన్న పెద్దలు' ప్రజాప్రతినిధులు మృతుని కుటుంబానికి పరామర్శించాలని ఓదార్చాలని అందరు కోరుకుంటున్నారు.

# మహిళలు ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలి.

## జిల్లా కలెక్టర్ నాగరాణి.

భీమవరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



:మహిళలు ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ద్వారా ఉన్నతంగా బలపడవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.ఫిబ్రవరి 24 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆర్.బి.ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం" ప్రచారానికి సంబంధించిన గోడ పత్రాలను కలెక్టరేట్ వశిష్ట సమావేశం నందు సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే దేశం దిన దినాభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు వారు సంపాదించిన, సమకూరిన ప్రతి ఒక్క రూపాయిని ప్రణాళిక బద్ధంగా అవసరమైన మేరకు మాత్రమే ఖర్చు చేసి, పొదుపు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వృధా ఖర్చులు, ఆడంబరాలకు పోవడం వంటివి అదుపులో ఉంచుకోవాలన్నారు. వీటి కారణంగా అప్పుల పాలవడం, సహాయం చేసే వాళ్ళు ముందుకు సంఘంలో గుర్తింపుకు డబ్బు కూడా కారణంగా ఉంటుందన్నారు. మహిళలు పొదుపరులుగా ఉంటూ, పిల్లలకు కూడా పొదుపు ఆవశ్యకతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడ ఖర్చు చేయవచ్చు, ఎక్కడ ఖర్చును అదుపు చేసుకోవాలి అనేది పూర్తి అవగాహన కలిగి ఉంటేనే ఆర్థికంగా బలపడగలరన్నారు. కరెంట్ బిల్లు, స్కూల్ ఫీజు, పాల బిల్లు, తదితర ఇంటి నెల వారి ఖర్చుల పట్టికను తయారు చేసుకోవడం ద్వారా ఎంతవరకు ఖర్చు పెట్టవచ్చు, ఎంత పొదుపు చేయవచ్చు అనేది స్పష్టంగా తెలుస్తుందన్నారు. గృహ అవసరాల కోసం తీసుకునే రుణాలను కూడా సకాలంలో చెల్లించడం ద్వారా తదుపరి రుణాలకు ఇబ్బంది లేని పరిస్థితి ఉంటుందన్నారు. ఏదైనా అవసరానికి మించి అప్పు చేస్తే కొత్త ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రతి మహిళ బాధ్యతాయుతంగా పొదుపును ప్రారంభిస్తే భవిష్య మదుపుకు ఊతంగా ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 24 నుండి 28 వరకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, మహిళలు పని ప్రదేశాలలో ఆర్థిక అక్షరాస్యతపై వివిధ పోటీలను నిర్వహించి ప్రథమ బహుమతికి రూ.1000/- లు, ద్వితీయ బహుమతికి రూ.700/- లు, తృతీయ బహుమతికి రూ.500/- లు అందుచేయడం జరుగుతుందని తెలిపారు.గోడ పత్రాలు ఆవిష్కరణలో డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద, పిడిడిఆర్డిఎ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పి డి డా. కె. సి హెచ్ అప్పారావు, జిల్లా టూరీజం శాఖ అధికారి కె.వెంకట అప్పారావు, సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, డీఈవో ఇ. నారాయణ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామస్వామి దేవస్థానం అభివృద్ధికి పనులకు 5000 విరాళం అందజేసిన అట్లూరి రాజశేఖర్ దంపతులు

హనుమాన్ జంక్షన్ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు అట్లూరి రాజశేఖర్, అట్లూరి చైతన్య దంపతులు 5000 రూపాయలు విరాళం అందజేసినట్లు శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య తెలియజేశారు. ఈ సందర్భంగా పరుచూరి సుకన్య మాట్లాడుతూ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి పనులకు నిధుల సేకరణలో తమ వంతు సహకారాన్ని అందిస్తున్న పరుచూరి ధన కోటేశ్వరరావు, పరుచూరి ప్రసాద్ లకు ఆమె అభినందనలు తెలియజేశారు

# చదువుకునేందుకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి

## జిల్లా కలెక్టర్ నాగరాణి.

భీమవరం:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



:బేడ (బుడ్గ) జంగం పిల్లలు చదువుకునేందుకు మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలెక్టరేట్లో కలిసిన వీరవాసరం మండలం పెర్కిపాలెం గ్రామానికి చెందిన బేడ (బుడ్గ) జంగం కుటుంబాల్లోని పిల్లలతో జిల్లా కలెక్టర్ ఉత్సాహంగా మాటామంతి కలిపి చదువుకోవడానికి ప్రోత్సహించారు. బేడ జంగం కుటుంబాలు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు పొందడంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించేందుకు ఆ కుటుంబాలకు చెందిన మహిళలు, పిల్లలు జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించడం జరిగింది. కుల ధృవీకరణ పత్రం లేని కారణంగా చదువుకోడానికి పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా చెడు అలవాట్లకు లోనవుతున్నారని ఆ కులంలోని విద్యార్థికుడు కుమారి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ బేడ జంగం కులస్తులకు ఎస్సీ కుల ధ్రువీకరణ అంశం ప్రభుత్వ పరిధిలో ఉందని, మీ విజ్ఞప్తిని ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుంది అన్నారు. ఈ లోపుగా పిల్లలందరిని బడికి పంపాలని, అర్హతను బట్టి కొంతమందిని వసతి గృహాల్లో, ఆరు సంవత్సరాల వయసు లోపు కలిగిన పిల్లలను బాల సదన్ లో చేర్పించడానికి చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాకు కొత్తగా బాల సదన్ కేటాయించడం జరిగిందని, పిల్లలకు రక్షణగా ఉండాలంటే ప్రభుత్వ వసతి గృహాల్లో మాత్రమే చేర్పించాలని కలెక్టర్ ను కలవడానికి వచ్చిన మహిళలకు అవగాహన కల్పించారు. పిల్లలను పేరుపేరునా వారి పేర్లను అడిగి ముద్దు చేస్తూ చదువుకుంటారా అని వారిని ప్రశ్నించడం జరిగింది. పిల్లలందరూ చదువుకుంటామని బదులిచ్చారు. వీరే కాకుండా జిల్లాలో ఎస్టీ కులాలకు చెందిన కుటుంబంలోని పిల్లలను తక్షణమే గుర్తించి వారు చదువుకుంటున్నారా, పనులకు వెళ్తున్నారా అనే అంశాలపై నివేదికను వెంటనే అందజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు కల్పిస్తామని, పిల్లలను చదువు మాన్పించవద్దు తల్లిదండ్రులకు సూచించారు. బడికి వెళ్లడం మానవద్దని, చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని పిల్లలకు హితవు పలికారు. మహిళలతో మాట్లాడుతూ మీరు డ్వాక్రా గ్రూపులలో ఉన్నారా, ప్రభుత్వం నుండి రుణాలు పొందుతున్నారా అని ప్రశ్నించారు. డ్వాక్రా గ్రూపులో ఉన్నామని, డ్వాక్రా రుణాలను మాత్రమే పొందుతున్నామని, కానీ ప్రభుత్వం నుండి ఏ విధమైన లబ్ధిని అందుకోలేపోతున్నామని విన్నవించారు. మీ అభివృద్ధికి ప్రభుత్వం పరంగా అందజేసే పథకాలను వర్తింపచేసేలా చూస్తానని, మీ పిల్లలను బడి మాన్పించవద్దని, కచ్చితంగా బడికి పంపాలని తెలిపారు.

# భార్యపై కొడవలితో దాడి చేసిన భర్త

ఉండి:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




అనుమానంతో భార్యపై భర్త కొడవలితో దాడి చేసిన సంఘటన ఉండి మండలం ఆరేడు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉండి గ్రామానికి చెందిన భావన సురేష్ కుమార్ ఆరేడు గ్రామానికి చెందిన పెరికల ధనలక్ష్మి కుమార్తె దేవి ని 10 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడని గత మూడు సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం సురేష్ కుమార్ మస్కట్ దేశం వెళ్లి ఇటీవల సంక్రాంతి సమయంలో ఇంటికి వచ్చాడని దేవి సమీప బంధువుతో సన్నిహితంగా ఉండటంతో ఆమెపై అనుమానం పెంచుకున్న భావన సురేష్ కుమార్ సోమవారం సాయంత్రం దేవితో గొడవపడి పక్కనే ఉన్న కొడవలి తీసుకుని దేవి పై దాడి చేయగా అడ్డుగా వచ్చిన దేవి తల్లి ధనలక్ష్మి పై దాడి చేసి పరారయ్యాడని గాయాలతో ఉన్న దేవిని తన తల్లి ధనలక్ష్మి స్థానికులు 108 సహాయంతో భీమవరం ఆస్పత్రికి తరలించి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.